## ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక



**ప్రజాపక్షం/అల్వాల్ :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరాస్యానికి ప్రతీక అని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. షేక్ మగ్దూం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్ మాట్లాడుతూ, ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### ఎస్‌పి నారాయణరెడ్డి




**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ఎస్‌పి కార్యాలయంలో పోలీస్ అధికారులతో జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బెట్టింగ్, జూదం,అక్రమ కార్యకలపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ కేసులపై రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఎర్రమట్టి, ఇసుక , గుట్కా , పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్న సందర్భంలో వెంటనే దాడులు నిర్వహించి కేసు పెట్టాలని అదేశించారు. ప్రజలకు సిసిటివిలు ఏర్పాటుపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గోన్నారు.



## రెండు చేతులూ కోల్పోయిన వ్యక్తికి కృత్రిమ చేతులు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** విద్యుత్ ప్రమాదంలో మోచేయి పైభాగం వరకు రెండు చేతులు కోల్పోయిన సుధాకర్ అనే పేద వ్యక్తికి ధనంజయ్ నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, రామానుజ సేవా ట్రస్టు, సంగమేశ్వర హెల్త్ ఎయిడ్స్ సంస్థ బిజినెస్ హెచ్ రాజు బంగోరెల ఆధ్వర్యంలో అందించిన సాంకేతిక సహకారంతో సుధాకర్‌కు సెన్సార్‌లతో పనిచేసే అధునాతన కృత్తిమ చేతులను (ప్రొస్థెటిక్ హండ్స్) అమర్చి వాటి సహాయంతో అన్ని పనులు చేయగలిగేలా శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా రామనుజ సేవా ట్రస్టు చైర్మన్ ధనంజయ్ మాట్లాడుతూ సుధాకర్ కృతిమ చేతులతో తనకు తానే గ్లాసు పట్టుకుని నీళ్లు తాగడం, స్పూన్‌తో ఆహారం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కృతిమ చేతివాడకం శిక్షణ ముగిసాక త్వరలో తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా ఆరు లక్షల విలువ చేసే ప్రొస్థెటిక్ హండ్స్‌ను సుధాకర్‌కు ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు.




## లీగల్ అవగాహనా శిబిరం

**ప్రజాపక్షం/చర్లపల్లి:** చర్లపల్లి కేంద్ర కారాగారాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి వి బాలభాస్కర్‌రావు సందర్శించి న్యాయ అవగాహన శిబిరం కార్యక్రమంలో పాల్గొని న్యాయపరమైన సలహాలు, సూచనలు చేశారు. ప్రధాన న్యాయమూర్తితో పాటు న్యాయ సేవాధికార జిల్లా కార్యదర్శి కిరణ్‌కుమార్, లాయర్లు, వాలంటీర్లు పాల్గొని కేంద్ర కారాగారం ఆసుపత్రి, ఖైదీల బారక్స్, పరిశ్రమలను వారు పరిశీలించారు. జైలులో ఖైదీలకు నిర్వహిస్తున్న సంస్కరణలు బాగున్నాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షణాధికారి జి రామచంద్రం, ఉప పర్యవేక్షణాధికారులు శశికాంత్, రత్నం, జైలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## దళితులకు కాంగ్రెస్ పెద్దపీట

### టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలుపరుస్తుందని, ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీలను తూ.చ తప్పకుండా అమలు చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. శనివారం శామీర్‌పేట మండలం పొన్నాల్‌లో శామీర్‌పేట వర్కింగ్ ప్రసిడెంట్, మాజి ఉపసర్పంచ్ గడ్డం రమేష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసిలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు పరుచుటకు అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టారని చెప్పారు. ఎస్‌సి వర్గీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇండ్లులేని నిరుపేదలకు ఇళ్లు కట్టించే బాధ్యత నాదేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఆర్‌టిఎ మెంబర్ జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కమటం కృష్ణారెడ్డి, వైఎస్ గౌడ్, కిషోర్‌యాదవ్, వెంకటేష్, సత్యనారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇళ్ల పథకం

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** స్థలం ఉండి ఇల్లు నిర్మాణం చేసుకోలేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రూ.5 లక్షలు సాయంగా అందించటం పలువురికి మేలు కలిగే పథకమని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని పొన్నాల గ్రామంలో శనివారం ఆయన మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జిల్లా రీజనల్ ట్రాన్స్‌పోర్టు అథారిటి సభ్యుడు భీమిడి జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల అధ్యక్షుడు వైస్ గౌడ్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, గడ్డం రమేష్, పొన్నాల గ్రామ మాజీ సర్పంచ్ సుకన్య తదితరులతో కల్సి ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.

## అన్నదానం మహాదానం..

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రిలోని అక్కన్న మాదన్నలు నిర్మించిన అతి పురాతణమైన శ్రీ విష్ణు శివాలయంలో శనివారం అన్నదానం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా, తుర్కపల్లి గ్రామానికి చెందిన కారింగ్ శ్రీనివాస్‌గౌడ్ వారి కుటుంబ సభ్యులు ఐదు వారాల పాటు అన్నదానం చేయడంతో ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల వినియోగానికి 'వాల్టా' చట్టం నిబంధనలు పాటింపు తప్పనిసరి



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** నీటి వనరుల సంరక్షణ, భూగర్బ జలాల వినియోగం, నీటిని వెలికితీసే సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, నిర్వహణ తదితర అంశాలపై వాల్టా చట్టం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా భూగర్భ జలశాఖాధికారి హరీష్‌బాబు సూచించారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో తెలంగాణా గ్రౌండ్ వాటర్ వెలికితీత, నియమాలు అన్న అంశంపై నిర్వహించిన సమావేశంలో భూగర్భ జల శాఖాధికారులు డా.ఈ .సత్యనారాయణ,డా.వంశీకృష్ణలు ప్రసంగించారు. వాల్టా చట్టం నీటి వనరుల సంరక్షణ, భూ ఉపరితల నీటి వినియోగాన్ని సమర్ధవంతంగా నియంత్రించేందుకుగాను రూపొందించిందని తెలిపారు. భూగర్భ జలాలను వినియోగించేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖల నుండి ఎన్‌ఒసి పొందాల్సి ఉంటుందన్నారు. వాణిజ్యపరమైన వినియోగదారులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, బల్క్ వాటర్ సప్లై, 25 వేల లీటర్లకు పైగా నీటిని వినియోగించే పట్టణ నివాస సముదాయాలు తప్పనిసరిగా వాల్టా చట్ట ప్రకారం ఎన్‌ఒసి పొందాలన్నారు. ఎన్‌ఒసి పొందేందుకు గ్రౌండ్ వాటర్ రెగ్యులేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టం వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చన్నారు. అక్రమంగా నీటిని వెలికితీసే వారిని నియంత్రించేందుకు విజిలెన్స్ కమిటి అధికారులు నిఘా ఉంటుందన్నారు. రెవెన్యూ అడిషనల్ కలెక్టర్, ఎమ్మార్వో, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, స్టేషన్ హౌజ్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్‌మెంట్ అధికార్లు, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ అధికార్లు, డిస్ట్రిక్ట్ గ్రౌండ్ వాటర్ అధికార్లు విజిలెన్స్ కమిటి సభ్యులుగా ఉంటారు.

## అక్రమ అరెస్ట్‌లను ఖండిస్తున్నాం

### డిజి సాయిలుగౌడ్

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అక్రమ అరెస్ట్‌లను తీవ్రంగా ఖండిస్తున్నామని, పలు సంఘాల పిలుపులు ఇవ్వకపోయిన ముందస్తు అరెస్ట్‌లు చేయడం దుర్మార్గమని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ కొత్తగూడెం ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివ రావు అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో స్వేచ్ఛగా ధర్నాలు, నిరసనలు చేసుకునే హక్కులను కల్పించాలని స్పీకర్ సాక్షిగా అసెంబ్లీలో ప్రస్తావించడాన్ని ఆయన గుర్తు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి విషయంపై స్పందించాలని కోరారు. ఇందుకు తగిన సూచనలు ఇంటలిజెన్స్, పోలీసులకు తగు ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని అన్నారు.

## లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ : కొలన్ హన్మంత్ రెడ్డి



**ప్రజాపక్షం/దుండిగల్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ.60,000/, ల సీఎం సహాయనిధి నుండి ని మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లి , కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 132, 131, 128, 127 డివిజన్ల లోని చెందిన వాసులు వెంకటేష్ గౌడ్, ఆవుల సత్తి రెడ్డి, అనిరుద్ లాల్, ఆవుల శోభ, శారదా, గోపాల రావు,ఊరడి రాములు, అన్నపూర్ణ, కులకర్ణి ప్రవీణ రూ. 60,000/ మరియు రుషి రాజ్ కు రూ.39, 000/మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ వీరేందర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కందాడి సుదర్శన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, ప్రసన్న కుమార్, జెస్సి పాల్, రాజి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, గోపాల్ రావు, కాయుమ్ పషా, తిరుపతి, మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సిఎంఆర్‌ఎఫ్ కొండంత అండ

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**ప్రజాపక్షం/నవాబుపేట్:** రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం,ఆ రోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం నవాబుపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన అర్హులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్‌ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, డైరెక్టర్లు నరసింహారెడ్డి, ఎం డి ఖదీర్, రాజశేఖర్ రెడ్డి, బలరాం,కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానల్లో వైద్యాధికారుల పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతనిధి:** జిల్లాలోని బస్తీ దవఖానాల్లో ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టుల భర్తీ చేసేందుకు ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని డిఎంహెచ్‌ఓ డా.ఉమాగౌరి పేర్కొన్నారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి టిఎస్ మెడికల్ కౌన్సిల్‌లో నమోదు చేసుకొని 18 నుండి 44 ఏళ్ల లోపు వయస్సున్న అభ్యర్థులు ఈ నెల 24న వాక్ ఇన్ ఇంటర్వ్యూకు జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో హాజరు కావాలన్నారు. ధరఖాస్తులతో తమ ఫొటోలు, ధృవీకరణ పత్రాలు తేవాలన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీయాలి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీయాలని మాజి సర్పంచ్ సింగం అంజనేయులు అన్నారు. శనివారం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్‌లో ప్రాథమిక పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు అంశాలు ఎంతో చక్కగా ఉన్నాయని వక్తలు కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు తాము ప్రదర్శించిన అంశాలపై ఇంగ్లీష్‌లో చక్కగా వివరించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు గ్రామస్థులు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి నాగరాజు, యువ నాయకుడు క్యాతం మధుకృష్ణ, బండి జగన్నాథం, కటికెల గోపి, వీరేషం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హిందూ స్మశాన వాటికను కాపాడాలి



**ప్రజాపక్షం/అల్వాల్ :** హిందూ స్మశాన వాటికను కాపాడాలని డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మచ్చ బొల్లారం ప్రజలు చేపట్టిన నిరాహార దీక్ష ఏడో రోజు దీక్షకు సంఘీభావంగా మద్దతు పలికారు. హిందూ స్మశాన వాటికను దీని పూర్వ పరాలు ఒక మహానుభావుడు స్వర్గీయ సామల వెంకట్ రెడ్డి హిందూ స్మశానం కోసం 15 ఎకరాలు, ముస్లింలకు 5 ఎకరాలు ఇవ్వడం జరిగింది. కానీ అక్రమంగా హిందూ స్మశాన వాటికను డంపింగ్ యార్డ్ గా అదేవిధంగా అక్రమ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. దీనిపై జేఏసీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. స్మశాన వాటిక పై కేసు పూర్వపరాలు పరిశీలించి తక్షణమే డంపింగ్ యార్డ్ ను అక్రమ నిర్మాణాలని ఆపాలని ఇది ప్రధానంగా హిందూ స్మశాన వాటికని దానిలో ఎటువంటి ఇతర కార్యక్రమాలు చేపట్టకూడదని ఒక రిపోర్ట్ కూడా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి తహసిల్దార్ రిపోర్ట్ ఇవ్వడం జరిగింది.కాబట్టి తక్షణమే దీన్ని డంపింగ్ యార్డ్ ను వెంటనే తీసివేయాలని అక్రమ నిర్మాణాన్ని ఆపాలని జేఏసీ సభ్యులు డిమాండ్ చేశారు. మచ్చ బొల్లారం డివిజన్ నుండి కాకుండా బోయిన్ పల్లి కొంపల్లి అల్వాల్ కుత్బుల్లాపూర్ తదితర అన్ని ప్రాంతాల నుండి రోజు దాదాపుగా 350 నుండి 400 వాహనాలు ఇక్కడ చెత్తను దంపు చేయడం జరుగుతుంది. చెత్త మాత్రమే కాకుండా హోటల్స్ మెడికల్ షాపుల నుండి వివిధ కాలుష్య పదార్థాల వలన ప్రజలు శ్వాసకోశ సమస్యలతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా పూర్వీకుల ఆత్మగౌరవం కాపాడాలని ప్రధానంగా హిందువుల స్మశాన వాటికను కాపాడాలని కాలనీ సభ్యులు ఎంపీ దృష్టికి తీసుకుపోవడం దానిపై వారు తక్షణమే స్పందించి డిప్యూటీ కమిషనర్ కు తక్షణమే ఈ అక్రమ నిర్మాణాలు ఆపాలని సూచించడం జరిగింది. పై అధికారులతో చర్చించి డంప్ చేయడం గాని అక్రమ నిర్మాణాలను డంపింగ్ యార్డ్ ను నిలిపివేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ ఆక్షన్ కమిటీ అధ్యక్షులు ఉదయ ప్రకాష్ ,ప్రధాన కార్యదర్శి పడాల సుధాకర్, రాజశేఖర్ రెడ్డి, కవిత పుష్ప, వీరేందర్, దయాసాగర్ రావు శ్రీనివాసరావు, శ్రీకాంత్ రెడ్డి కర్ణ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించేందుకు చర్యలు

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** శనివారం నాడు కలెక్టర్ కార్యాలయంలో డాక్టర్ బాబు గ్జీవన్ రామ్ ,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హజరై జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను విజవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవరసమన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్దిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. మహనీయుల జీవిత చరిత్ర లను తెలుసుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు ,ఉద్యోగులు ,ప్రజలు , విద్యార్థులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తు తరాలకు జగ్జీవన్ రామ్ ,అంబేద్కర్ ,మహాత్మజ్యోతిభావులే జీవిత చరిత్రలు తెలుసుకునే విదంగా చిత్ర నాటక ప్రదర్శన ద్వారా తెలిపి విధంగా చర్యలు తీసుకుంటామ ని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, మల్లేశం, కమలకర్‌రెడ్డి,శంకర్‌నాయ ,దళిత సంఘల నాయకులు పాల్గోన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ మండల పరిధిలోని కస్తురిబాగాందీ బాలిక పాఠశాలలో ఖాళీగా ఉన్నటువంటి అసిస్టెంట్ కూక్ పోష్టకు ధరఖాస్తు చేసుకోవలని వికారాబాద్ విద్యాధికారి బాబు సింగ్ ఓక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పోస్టుకు విద్యార్హతలు 7వ తరగతి చదివి ఉండలని ధరఖాస్తులు వికారాబాద్ యంఆర్‌సి మండల వనరుల కేంద్రంలో సోమవారం వరకు అందజేయాలని తెలిపారు.

## పేలుడు సంభవించి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/చర్లపల్లి:** చెత్తను తొలగిస్తుండగా పేలుడు సంభవించి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నేరేడ్‌మెట్‌లో నివాసముండే నాగరాజు(37) కుషాయి గూడ మార్కెట్ వెన కాల లైన్‌లో ఒక భవనం వద్ద చెత్తను తొలగిస్తుండగా తొలగింపు సమయంలో అందు లోనుంచి రసాయ నాలు వెలువడి పేలుడు సంభ విం చి తీవ్ర గాయాలతో అక్కడిక్కడే మృతి చెందాడని మృతదేహన్ని గాంధీ ఆసుపత్రి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి ఎస్ఐ సాయిలు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.



## విద్యుత్ షాక్‌తో కాడెద్దు మృతి

### వ్యవసాయం ఎలా చేసుకోవాలని కన్నీరు పెట్టుకున్న రైతు

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** విద్యుత్ షాక్ తో ఓ ఎద్దు మృతి చెందిన ఘటన నవాబుపేట మండలం నాగిరెడ్డి పల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రైతు నర్సన్నోళ్ల రాంరెడ్డి నాగిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో 11కేవి విద్యుత్ వైర్ల షాక్ తో ఎద్దు మృతి చెందిందని దీనికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం అని చెప్పుకొచ్చాడు. ఒక ఎద్దు ప్రమాదవశాత్తు అప్పుడే చనిపోగా మరొక ఎద్దు కొనఊపిరితో కొట్టుమిట్టు లాడిందని అన్నారు. తనకు వ్యవసాయ పనులకు ఉపయోగ పడుతుందని, వ్యవసాయం ఎలా చేసుకోవాలో అని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు. సుమారు ఎద్దు విలువ రూ.80వేల వరకు ఉంటుందని, ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.


## పర్యాటక కేంద్రంగా కోట్‌పల్లి ప్రాజెక్టు

### అసెంబ్లీ సమావేశంలో తాండూరు ఎంఎల్‌ఎ

**ప్రజాపక్షం/తాండూరు:** వికారాబాద్ జిల్లాలోని కోట్‌పల్లి ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని తాండూరు ఎంఎల్ ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి కోరారు. శనివారం జరిగిన అసెంబ్లి సమావేశంలో ఈ ప్రాంత సమస్యలపై ఎంఎల్‌ఎ మనోహర్‌రెడ్డి ప్రస్తవించారు. కోట్‌పల్లి ప్రాజెక్టు ఉమ్మడి జిల్లాకే మణిహారంగా నిలిచిందని గుర్తు అన్నారు. అట్టి ప్రాజెక్టుకు సందర్శనకు శని, ఆదివారాలు పర్యాటకులతో సందడి నెలకొటుందని తెలిపారు. కోట్‌పల్లి ప్రాజెక్టును సందర్శించెందుకు హైదరాబాద్ మహానగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి సందర్శకులు వస్తుంటారని తెలిపారు. ఐదు నుండి పదివేల మందివరకు సందర్శకులు వస్తారని సబాదృష్టికి తీసుకవచ్చారు. గత ప్రభుత్వ హాయంలో అరకొర వసతులు కల్పించడంలో ఇబ్బందులు పడే వారని అన్నారు. టూరిజం మంత్రిత్వశాఖ ద్వారా కోట్‌పల్లి ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు బోటింగ్ ఏర్పాటు చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే పరిగి నియోజకవర్గానికి చెందిన పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు.

## పేదలకు రంజాన్ కిట్ల పంపిణీ

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** పేద ప్రజలకు రంజాన్ సందర్భంగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్ వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డి పేట్‌లోని ఆయన నివా సంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనం సంపాదించిన దాంట్లో పేదవారికి కొంత సహాయం చేయాలని తెలిపారు. 10 రకాల ఆహార సామగ్రి సుమారు రూ. 1600 ఉంటుందిని ఇందులో మొత్తం 1000 మందికి పంపిణీ చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు షబ్బీర్ హుస్సేన్, సయ్యద్ ఇక్బాల్, అబీ , జమీర్ హుస్సేన్, తదితరులు పంపిణీ చేశారు.



## రాపోలు గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/పరిగి :** రాపోలు గ్రామంలో చలివేంద్రమును మండల కాంగ్రెస్ పార్టీ యుత్ ప్రెసిడెంట్ పవన్‌కుమార్ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాపోలు గ్రామంలో ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుండు వెంకటేష్, నరసింహరెడ్డి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించండి: కార్పొరేటర్ ప్రేమ్



**ప్రజాపక్షం/ సరూర్‌నగర్:** సిసిరోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని గడ్డి అన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి కమిషనర్‌ను కోరారు. శనివారం జిహెచ్ఎంసి కార్యాలయంలో కమిషనర్ కె.ఇలాంబరితి, మేయర్ విజయలలను కలిసి నిధులు మంజురు చేయాలని కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు. ప్రేమ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో నూతన రోడ్లు నిర్మాణం కోసం నిధులు మంజురు చేయాలని కోరడం జరిగిందన్నారు. స్పంధించిన కమిషనర్ త్వరలోనే నిధులు మంజూరు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన్నట్లు కార్పొరేటర్ తెలిపారు.

## నీటి పొదుపు చర్యలు పాటించాలి



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** రానున్న కాలంలో వేసవి తీవ్రత దృశ్య ప్రతి ఒక్కరూ నీటి పొదుపు చర్యలు పాటించాలని రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి ఎస్.మాధవరావు అన్నారు. శనివారం 'ప్రపంచ నీటి దినోత్సవం' సందర్భంగా భూగర్భజలాలు : హిమానీ నదుల సంరక్షణపై జిల్లాలోని కందుకూరు గ్రామంలో ప్లాంట్ లిపిడ్స్ ఇండస్ట్రీ సహకారంతో, పిఆర్‌డిపి ఎన్‌జిఒ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రానున్న ఎండకాల తీవ్రత దృష్ట్యా నీటిని వృథా చేయకుండా చాలా పొదుపుగా వాడుకుంటూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇండ్లలో, వ్యవసాయ క్షేత్రాల్లో, ఇండస్ట్రీస్ ఆవరణలో వాననీటి సంరక్షణ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు, ఫాంపాండ్స్ తప్పక నిర్మించాలని తద్వారా భావి తరాలకు నీటి సంపదను వారసత్వంగా ఇవ్వాలని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీస్ యాజమాన్యం, సిబ్బంది, కార్మికులు, భూగర్భజలశాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేశ్



**ప్రజాపక్షం/యాచారం :** రైతులందరూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేశ్, ఎడిహెచ్ హరితలు అన్నారు. శనివారం మండల పరిధిలోని గడ్డమల్లాయగూడ, చౌదర్‌పల్లి, మొండిగౌరేల్లి గ్రామాల్లో కూరగాయల పైలేట్ ప్రాజెక్ట్ తీసుకున్న విషయం తెలిసిందే గ్రామ సభలు నిర్వహించి రైతులనుండి ధరాఖాస్తులు స్వీకరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా అదుకోవడానికి కృషి చేస్తున్నామని అన్నారు. వ్యవసాయశాఖ, పట్టు పరిశ్రమ, శాఖలో అమలు అవుతున్న పథకాలు డ్రీఫ్, స్ప్రింక్లర్లు, పివిసి పైపులు, పట్టుపురుగుల పెంపకం ,సోలార్, వ్యవసాయ యంత్రాలు, బ్యాటరీ, పవర్ పంపులు, కూరగాయల విత్తనాలు, నారు రైతులకు అందివ్వడం జరుగుతుందని అన్నారు. వివిధ పథకాలకు సంబంధించి 212 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఒ హిమబింద్, నవీన, కమిషన్ నుండి ఎఒ వెంకటప్రసాద్, ఎడిఎ ఇబ్రహింపట్నం రాధిక, మండల వ్యవసాయధికారి అర్ రవినాథ్ , ప్రజాప్రతి నిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో బిజెపి తిరుగులేని శక్తిగా కావడం ఖాయం: అందెల



**ప్రజాపక్షం/ సరూర్‌నగర్:** రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించనుందని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్‌ను శంషాబాద్‌లోని ఆయన నివాసంలో అందెల శ్రీరాములు పలువురు నాయకులతో మర్యాధ పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ నూతన జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్ సారధ్యంలో జిల్లాలో పార్టీ మరింత పటిష్టం కావడంతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక ప్రజాప్రతినిధులను బిజేపి పార్టీ సాధించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వరం అసెంబ్లి కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, కో కన్వీనర్ తర్రె మల్లేష్ యాదవ్, తుక్కుగుడ మున్సిపల్ మాజీ ఛైర్మన్ బరిగెల హేమలత రాజుగౌడ్, బడంగ్‌పేట కార్పోరేషన్ అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణరెడ్డి, సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, ఢిల్లీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల ఇంత చులకన భావనా?

ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యా నాయక్



**ప్రజాపక్షం/ఎల్బీనగర్:** అహంకారంతో గిరిజన మహిళా కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి తీవ్రంగా అవమానించిన ఎల్బీ నగర్ ఎమ్మెల్మే సుధీర్‌రెడ్డికి ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదని, వెంకటనే రాజీనామా చేయాలని తెలంగాణ ట్రైబల్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ డిమాండ్ చేశారు. బానోతు సుజాత నాయక్ వారి నివాసానికి వచ్చిన చెల్లయ్య నాయక్ ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం పై ప్రమాణం చేసిన సుధీర్‌రెడ్డి.. మహిలల పట్ల ఇంత చులకన భావంతో, వివక్ష పూరితంగా మాట్లాడడడం దుర్మార్గమన్నారు. మహిళల పట్ల గౌరవం, సమాన భావన సుధీర్‌రెడ్డికి లేదని, గిరిజన మహిళ అంటే ఇంత చులకన భావమా? అపి ప్రశ్నించారు. నీవు చాలా తప్పు చేశావు.. ప్రజాప్రతినిధిగా ప్రజా జీవితాలను మార్చాల్సిన నీవు ఇంత నీచంగా మాట్లాడావు. నీకు నైతిక విలువలు ఉంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుద్దా సత్యనారాయణ, పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, ఎస్టీ సెల్ ఎల్బీ నగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, నాయకులు దేరంగుల కృష్ణ, గౌని నరసింహా గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, దుర్గారెడ్డి, మహిళ నాయకులు రాజేశ్వరి, అనసూయ, లతా గౌడ్, కవిత, మణిశ్రీ, భాను, జంగయ్య యాదవ్, కిరణ్, సీతారాం నాయక్, జానికిరాం నాయక్, ధంజిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పిట్ట రజిత



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** కాంగ్రెస్ పార్టీ షా ద్‌నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలిగా పి ట్ట రజితను ఎన్నుకున్నారు. శనివారం రం గారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి ద్వారా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురా లు పిట్ట రజిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తాను నిరంతరం కృష చేయున్నట్లు తెలిపారు. తనపై న మ్మకం పెట్టి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునితారావు ఆదేశాల మేరకు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా పిట్ట రజిత వెంకటయ్య బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిపారు. తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర అ ధ్యక్షురాలు సునీతారావు, జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీ ర్లపల్లి శంకర్, మండల అధ్యక్షురాలు చలివేంద్రంపల్లి రాజులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నగర అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేద్దాం

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నగర అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేద్దామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్థాయిసంఘం సభ్యులతో అన్నారు. జిహెచ్ఎంసి స్థాయిసంఘం సమావేశం మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , కమిషనర్ ఇలంబర్తి అభినందనలు తెలిపి, సభ్యులందరిని శాలువలతో సన్మానించారు. అనంతరం అధికారులు, స్థాయిసంఘం సభ్యుల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ స్థాయిసంఘం అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో కమిటీ సమావేశాలను నిర్వహించుకుని అన్ని అంశాలను సమగ్రంగా చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసికి పెద్దఎత్తున నిధులను మంజూరు చేస్తుందన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి జిహెచ్ఎంసి తరుపున మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహాలక్ష్మి రమన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, సి.ఎన్. రెడ్డి, వి.జగదీశ్వర్ గౌడ్, బురుగడ్డ పుష్ప నగేష్, అదనపు శివకుమార్ నాయుడు, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, వేణుగోపాల్, ఎస్. పంకజ, గీతా రాధిక, రఘుప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు, సుభద్ర దేవి, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, ఉపేందర్ రెడ్డి, వెంకన్న, చీఫ్ సిటీప్లానర్ కె. శ్రీనివాస్, సి.ఇలు రత్నాకర్, కోటేశ్వరరావు, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ ఉమా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/కొందుర్గు:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ ఆసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని జిల్లేడ్‌చౌదరిగూడ మండల సిపిఐ కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని వీరన్నపేట్, జిల్లెడ్, గుర్రంపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదని, దీంతో వారు ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా కూలీ పనులు చేస్తున్న, కూలీలకు కూడా ఏడు వారాలుగా కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో, వారు కూడా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే డబ్బులను కూలీల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో కూలీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని, వెంటనే కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బికెఎంయు జిల్లా కోశాధికారి ఎం కృష్ణ, లావణ్య, నవీన్, యాదయ్య, స్వప్న, నర్సమ్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా?

ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్‌చౌహాన్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ప్రజా పాలనలో సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్‌చౌహాన్ ప్రశ్నించారు. శనివారం ఎలాంటి ధర్నాలకు, ముట్టడిలకు పిలుపునివ్వకపోయినా విద్యార్థి సంఘాల నేతలను అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎం.పవన్ చౌహాన్ మాట్లాడుతూ విద్యారంగా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టులు చేయించడం సరైన పద్ధతి కాదని అన్నారు. శాసన సభ నడుస్తున్న సమయంలో ముట్టడికి, ధర్నాకు ఎలాంటి పిలుపు ఇవ్వలేదని, కేవలం ఇంటలిజెన్స్ అధికారుల మాటలు విని అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ప్రజాపాలనలో సమస్యలపై ప్రశ్నించే హక్కు ఉంటుందని భావిస్తే ఎక్కడి అక్కడే అరెస్టులు చేయించడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తుంటే పరిష్కరించాల్సిన ప్రభుత్వం అడ్డుకొని విద్యార్థి సంఘాల నేతలపై అరెస్టు చేయడం దారుణమని అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిఫ్‌లను తక్షణమే విడుదల చేయాలని, బడ్జెట్‌లో కేవలం ఏడు శాతం నిధులు కేటాయించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సకాలంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు హెచ్చరించారు.

# నీటి పొదుపుతోనే భవిష్యత్తు

జలమండలి ఎం.డి. అశోక్ రెడ్డి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రపంచంలో జీవకోటికి ఆక్సిజన్ తర్వాత అంతటి విలువైంది నీరు మాత్రమే అని జలమండలి ఎం.డి. అశోక్ రెడ్డి అన్నారు. ఆక్సిన్ లేకపోతే ఒక నిమిషం కంటే ఎక్కువ సేపు బతకలేమని, అదే నీరు లేకపోతే ఒకటిరెండు రోజుల కంటే ఎక్కువ రోజులు బతకడం కష్టమన్నారు. నీరు అనేది విలాసవంతమైనది కాదని, అది అత్యవసరమైనదన్నారు. అందుకు ఇంతటి ప్రాముఖ్యమైన నీటిని వృథా చేయకూడదన్నారు. జలమండలి ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వెంగళ్ రావు నగర్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ బాలికల పాలిటెక్నిక్ కళాశాల వేదికగా జరిగిన ఈ వేడుకలకు అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ కోటీ 30 లక్షలు కలిగిన హైదరాబాద్‌కు రోజూ తాగునీరు సరఫరా చేయడం పెద్ద సవాలుతో కూడుకున్న పని అన్నారు. పెద్ద పంపులు, భారీ పైపుల ద్వారా నగర పౌరులకు జలమండలి నీటి సరఫరా చేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో తగినంత స్థాయిలో భూగర్భ జలాలు లేకపోవడం వల్లే, 150 కిలో మీటర్ల నుంచి తాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. ఇక్కడ భూగర్భ జలాలు సరిపడా ఉంటే అంత శ్రమ పడే అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌సి, డైరెక్టర్ ఆపరేషన్స్2 వి.ఎల్. ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్1 డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, సిజిఎం ప్రభు, జిఎం హరిశంకర్, ఇంకుడు గుంతల నిర్మాణ ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెఎంసి అధికారులతో సమస్యలపై సమీక్ష

బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కమిషనర్ శరత్ చంద్ర




**ప్రజాపక్షం/గండిపేట:** బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయ కౌన్సిల్ హాల్, కిస్మత్ పూర్ యందు కమిషనర్ బి.శరత్‌చంద్ర పలు విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై మేనేజర్ ఈ.మంజులత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి యాదయ్య పలు విభాగాల అధికారులతో కలిసి చర్చించారు. ప్రధానంగా మంచినీటి వనరులు, వార్డు వారీగా కార్యచరణ ప్రణాళిక, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహణ, ట్రేడ్ గ్లైసెన్స్‌ల జారీ, ఎల్ఆర్ఎస్ సర్వే అడ్వర్ టైస్మెంట్ పన్నుల వసూలు, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వన మహోత్సవం నందు గల టార్గెట్స్ ప్రకారము మొక్కలు పెంచుట, నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ నిర్వహణ, రాబోవు సంవత్సంలో టార్గెట్స్ ప్రకారం నర్సరీల పెంపు, వివిధ వార్డులలో వీధి దీపాల నిర్వాహణ, నూతన లైట్లు ఏర్పాటు రిపైర్స్, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణలపై చర్యలు, కోర్టు కేసులు, నూతన బడ్జెట్ ప్రతిపాదనలు, బ్యాలెన్స్, చెల్లింపులు, ఆడిట్ అభ్యంతరాలు, బ్యాంక్ లింకేజ్ ఇందిరా మహిళ శక్తి స్కీమ్, వివిధ టార్గెట్స్, నూతన సంఘాల ఏర్పాటు, స్వచ్ఛ సర్వేక్షన్2025 సిటిజన్ ఫీడ్ బ్యాక్‌పై సమీక్షించారు. ఈ సమావేశంలో వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, డిఇలు, ఆర్‌పిలు, శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

## శంషాబాద్ పరీక్షా కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పదో తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్ లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## పండ్ల మార్కెట్‌లో హమాలీ రేట్లు పెంచాలి

ఎఐటియుసి డిమాండ్



**ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్‌మెట్ :** బాటసింగారం పండ్ల మార్కెట్‌లో పని చేస్తూన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చైర్మన్ చిలక మాదుసూధన్ రెడ్డి శనివారం నాడు ఎఐటియుసి కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినాతి పత్రం అదంజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యా ల యాదిరెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్‌లో పని చేస్తున్న కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని సరైనా సౌకార్యలు కల్పించాలని అన్నారు. లోడింగ్ అన్‌లోడింగ్‌లో రేట్లు పెంచాలని కోరుతున్నారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా రేట్లు పెంచి కార్మికులను అదుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయడానికి చైర్మన్ సానుకులంగా స్పదించారని తెలిపారు. సమస్యలు పరిష్కారం కా కపోతే కార్మికులు చేసే పోరాటంకు సిపిఐ అండంగా ఉంటుందని తెలిపారు. ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ ఇన్‌చార్జి అజ్మీర్ హరిసింగ్ నాయక్, ఎఐటియుసి నాయకులు కేతరాజు నర్సింహ్మా, గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ ఎఐటియుసి కార్యదర్శి చిన్నా గౌడ్, షరిప్, పోశయ్య, శంకర్‌నాయక్, ధూపం నిరంజన్, మల్లేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజిన్, మండల కేంద్రాలకు సంఘాన్ని విస్తరించాలి

తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం తీర్మానం



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా లోని అన్ని డివిజినల్, మండల కేంద్రాలకు తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యక్రమాలని విస్తరంప చేయాలని తీర్మానించారు. శనివారం తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం రంగారెడ్డి జిల్లా కార్యావర్గ సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు ఐడిఒసి కలెక్టరేట్ కార్యాలయం కొంగరకాలన్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామారావు అధ్యక్షతన జరిగింది. సమావేశాన్ని జిల్లా కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి ప్రారంభించగా ఈ సమావేశంలో గెజిటెడ్ అధికారుల సంఘం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు అందరు పాల్గొన్నారు. పలు అంశాలపై విస్తురత చర్చల అనంతరం పెండింగ్ బిల్స్, నాలుగు డిఎలు వెంటనే విడుదల చేయాలని తీర్మానించడమైనది. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో గెజిటెడ్ అధికారుల సభత్వ నమోదు కార్యక్రమాన్ని ఏప్రిల్ నెలలోపల పూర్తి చేయాలని,కలెక్టరెట్ ఉద్యోగులకు ఇంటి అద్దె భృతి 24 శాతానికి పెంచాలని, మధ్యాహ్నం భోజన విరమములో నిరసన కార్యక్రమం చేపట్టాలని తీర్మానించారు. అంతేకాకుండా పిఆర్ సిని వెంటనే ప్రకటించి, అమలు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్దరణ చేయాలనీ, రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల హోసింగ్ సొసైటీ ఏర్పాటు తోపాటు డివిజినల్, మండల కేంద్రాలకు సంఘం కార్యక్రమాలని విస్తరంప చేయాలని, తదితర డిమాండ్లతో కూడిన తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ కేంద్ర సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, అసోసియేట్ అధ్యక్షుడు పిసి వెంకటేష్, గంపా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నూతనకంటి వెంకట్, రేవతి, అలివేలు, బాలరాజు,జాయింట్ సెక్రటరీలు లక్ష్మణ్ స్వామి, అనిత, మహేశ్వరి, సుజాత, శ్రవణ్ కుమార్, రాకేష్, సైదమ్మ శాంతిశ్రీ, మంజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ జిల్లా సన్నాహక సమావేశం


రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** నేడు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ఆరంగర్ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లేందుకు పల్లెపల్లెలో పాదయాత్ర నిర్వహించేందుకు చేపట్టే జిల్లా సన్నాహక సమావేశంలో కాం గ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టియుఎఫ్ఐడిసి చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి తెలిపారు. శనివారం ఆరంఘర్ లోని గ్రాండ్ ఫంక్షన్ హాల్ సమావేశం సంబంధించిన ఏర్పాట్లను డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందని డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అన్నారు. అందులో భాగంగానే బిసి కుల గణన చెప్పట్టి, రిజర్వేషన్ బిల్లు తోపాటు ఎస్ సి వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో ఆమోదింప చేశాన్నారు. సి డబ్ల్యూసి, టిపిసిసి పిలుపుమేరకు మార్చి 23 ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ఆరంఘర్‌లోని గ్రాండ్ ఫంక్షన్ హాల్ జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ జిల్లాలో విస్తృతస్థాయిలో తీసుకెళ్లిఎందుకు సన్నాక సమావేశంలో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సి డబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశి చందర్ రెడ్డి, టిపిసిసి ప్రచార కారదర్శి మధు యాష్కి గౌడ్‌తోపాటు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు, పాల్గొనున్న ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కార్పొరేషన్‌ల మాజీ చైర్మన్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్లు, కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కార్యకర్తలతోనే ప్రజల సమస్యలకు పరిష్కారం

చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం/షాబాద్ :** కార్యకర్తలతోనే ప్రజల సమస్యలకు పరిష్కారం సాధ్యం అన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలో బిజెపి జెండను చేవెళ్ల ఇన్‌చార్జి కెఎస్ రత్నం, షాబాద్ మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. గ్రామాల్లో సమస్యలు గ్రామంలో ఉండే కార్యకర్తలకు తెలుస్తుంది. ఈ విషయంను ప్రభుత్వాలకు చెప్పి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామంలో బిజెపి నాయకులు నిరంతరం కష్టపడి ప్రజా సేవకు అంకిత భావంతో పని చేయాలన్నారు. కార్యకర్తలు పార్టీ కష్టపడినప్పుడే నాయకులు అవుతారని వివరించారు. నియోజకవర్గంలో అని మండలాల్లో వార్డులతో సహా కార్యకర్తలను నియమించేందుకు ప్రయత్నించాలని సుచించారు. గ్రామ స్థాయిలో పార్టీకి బలం ఉన్నపుడే రాష్టంలో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. దేశంలో మోడి పరిపాలనను చూసి ప్రతి రాష్టంలో బిజెపి ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కిరణ్, పీసరి సతీష్ రెడ్డి, క్యామ నారాయణ వివిధ గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

